కర్నూలు | నంద్యాల
వార్త
19 ఏప్రిల్, 2023 బుధవారం పేజీలు 4

# ఒక్క విద్యార్థి కూడ బడి బయట ఉండకూడదు

**- మహిళల విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టాలి : జిల్లా కలెక్టరు డా. సృజన**



**కర్నూలు విద్య, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** ఒక్క విద్యార్థి కూడ బడి బయట ఉండకూడదని, మహిళల విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టాలని జిల్లా కలెక్టరు డా.సృజన విద్యాశాఖాధికారులను అదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మీని కాన్ఫరెన్స్ హాల్‌లో విద్యాశాఖాధికారులతో జిల్లా కలెక్టరు సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత జిల్లాలో మొత్తం ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలు కలిపి 2239 ఉన్నాయని అందులో 13,637 మంది ప్రభుత్వ,ప్రైవేట్ ఉపాధ్యాయులని, విద్యార్థులు 4,50,671 మంది ఉన్నారన్నారు. అందులో మోడల్‌స్కూల్ 16, ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యను అభ్యసిస్తున్నారని డిఇఓ వివరించారు. కలెక్టరు మాట్లాడుతూ ప్రత్యేకంగా బాలికల వసతి గృహాలు ఎక్కడ ఉన్నాయో వాటికి సంబంధించిన నివేదికను అందజేయాలని జిల్లా కలెక్టరు సూచించారు. బడి బయట పిల్లలు ఎంత మంది ఉన్నారో సిఆర్‌పిలు, సచివాలయాల్లో సంక్షేమ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, ఎఎన్‌ఎంలు, అంగన్‌వాడీ వర్కర్స్‌తో సర్వే జాయింట్‌గా చేయాలని డిఇఓను అదేశించారు. జిల్లాలో మహిళల అక్షరాస్యత కేవలం 40 శాతము మాత్రమే ఉందని దీంతో పోలీసే గిరిజన ప్రాంతాలో మహిళలు చాల మందంజలో ఉన్నారన్నారు. జిల్లా తొలి మహిళా సర్వోన్నత అధికారిగా మహిళల విద్యాభివృద్ధికి కృషిచేయడంతో పాటు బాల్య వివాహాల మీద ప్రత్యేక దృష్టి కేంద్రికరిస్తారన్నారు. మహిళా శిశుసంక్షేమశాఖ మండలస్థాయి అధికారులు సమన్వయంతోపనిచేసి బాల్యవివాహాలు, మూఢ నమ్మకాల నుంచి వారిని బయటకు తీసుకురావాలన్నారు. మధ్యాహ్నభోజనానికి సంబంధించి 1436 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందన్నారు. నాడు నేడుకు సంబంధించిన ఫేజ్-1లో 594 పాఠశాలలు పూర్తి చేవామని, ఫేజ్-2లో 1081 స్కూల్స్ నిర్మాణం జరుగుతుందన్నారు. సమావేశంలో డిఇఓ రంగారెడ్డి, ఎస్ఎస్ఏ పిఓ వేణుగోపాల్, మధ్యాహ్నభోజన సహాయ సంచాలకులు శామ్యూల్ పాల్, సెక్టోరల్ అఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి

**- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి**

**ఆదోని,ఏప్రిల్ 18,ప్రభాతవార్త:** వైసిపి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిడిపి నుంచి పది కుటుంబాలు వైసిపి పార్టీలోకి చేరారని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నాగలాపురం గ్రామానికి చెందిన దినేష్, నరసప్ప,సూగూరు వీరేష్, వీరనాగప్ప, సిద్దయ్య, లోకేష్,రాముడు, రామాంజనేయులు, నాగిరెడ్డి తదితరులు వైసిపి పార్టీలోకి చేరారు. వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలు ముఖ్యం కాదు గ్రామ అభివృద్ధి ముఖ్యమని గ్రామంలో అందరు కలిసిమెలసి ఉండి గ్రామ అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో కొందరు చోటమోటా నాయకులు ప్రజల మద్య చిచ్చు పెట్టి మేము న్నామంటూ రెచ్చగొడుతుంటారని అలాంటి వారి మాటలు పట్టించుకోకుండ గ్రామ అభివృద్దిని ప్రతిఒక్కరు సహకరించి సహకరించి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. దేశానికి వెన్నముక గ్రామాలని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకుడు ధణాపురం రామాంజనేయులు,వైసిపి యువ నాయకులు బసవరాజుల ఆద్వర్యంలో ఎమ్మెల్యే కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు ఈరన్న,ఉచ్చీరప్ప,గ్రామస్తులు పాల్గొన్నారు.



# టిడిపి అధికారంలోకి రాగానే..
# సమస్యలన్నీ పరిష్కరిస్తాం..!

- అక్రమంగా 6లక్షల ఫింఛన్లు తొలగించారు
- సంక్షేమం పేరుతో ధరలు పెంచారు
- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్





టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. మంగళవారం నారా లోకేష్ యువగళం పాదయాత్ర రెండోరోజు ఆలూరు టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ ఆద్వర్యంలో మండలంలోని పల్లెదొడ్డి, గద్దెరాళ్ల,దేవనకొండ గ్రామాల నుండి కుంకనూరు,అలారుదిన్నె గ్రామ బస్‌స్టేజీల మీదుగా సాగింది. ముందుగా పల్లెదొడ్డి గ్రామంలో పాదయాత్ర కొనసాగుతూ ఆ గ్రామానికి చెందిన మహిళా రైతు నాగమ్మ పొట్టేళ్ల ఫామును పరిశీలించారు. పల్లెదొడ్డి,గద్దెరాళ్ల గ్రామంలో మహిళలు కళశాలతో లోకేష్‌కు ఘనస్వాగతం పలికారు.

*దేవనకొండ, ప్రభాతవార్త :*

దేవనకొండ గ్రామ శివారులో వ్యవసాయ కూలీలతో టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మతో కలిసి నారా లోకేష్ వారితో ముఖాముఖీ నిర్వహించారు. జాతీయ ఉపాధి పథకం కింద చెల్లిస్తున్న వేతనాలు అరకొరగా ఉన్నాయని నిత్యావసర సరుకులు పెరిగాయని కూలీలు తెలియజేశారు. అందుకు స్పందించిన నారా లోకేష్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తే పెంచిన ధరలు తగ్గిస్తామని,ఉపాధి హామీ పథకం కింద కూలీలకు చెల్లించే వేతనాలు పెంచుతామన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో ఓ వైపు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెబుతూ మరోవైపు నిత్యావసర సరుకుల ధరలు పెంచి పేద,మద్య తరగతి ప్రజలపై పెనుభారం మోపిందని విమర్శించారు. రాష్ట్రంలో అక్రమంగా 6లక్షల ఫింఛన్లు తొలగించారని ఆరోపించారు. అలాగే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ ఎక్కడ అని ప్రశ్నించారు. దేవనకొండ గ్రామ చెరువును పరిశీలించారు. గత టిడిపి ప్రభుత్వంలో జరిగిన హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ పనుల ద్వారా చెరువుకు నీటి తరలింపు జరగడంతో నీటితో కలకలలాడుతుందన్నారు. చెరువు సమీపంలో ఉన్న బోర్లలో భూగర్భ జలాలు పెరిగాయన్నారు.

● వివరాలు 2లో

## దొంగతనాల నివారణకు గట్టి చర్యలు



**నంద్యాల క్రైం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** జిల్లాలో దొంగతనాల నివారణకు గట్టి చర్యలు తీసుకుంటున్నామని పోలీస్‌లకు ప్రజలు సహకరించాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ప్రతిఒక్కరు వారి వద్ద ఉన్న విలువైన వస్తువులు, నగదు, బంగారం ఇంట్లో పెట్టకూడదని అవసరమున్నవి మాత్రమే లాకర్‌లో భద్రపరచడం ఉత్తమమైన పద్దతి అన్నారు. బీరువాకు తాళాలు వేసిన తరువాత బీరువపై, బట్టలకింద ఉంచడం చేయరాదని సూచించారు. గ్రామాలకు వెళ్లనప్పుడు ఇంటివద్ద వుండే ముఖ్యమైన బంధువలకు ఫోన్ ద్వారా గమనిస్తు ఉండాలని లేక ఒకరి కాపలా ఉంచుకోవాలని సూచించారు. వేసవికాలంలో ఇంటిమిద్దెలపై పడుకున్నప్పుడు నిద్రలో మెలుకువచ్చినప్పుడు గమనిస్తు ఉండాలన్నారు. ఇంటికి నలువైపులా డివిఆర్, ఎన్‌విఆర్‌ను రహస్య ప్రదేశాల్లో భద్రపరచుకొని మొబైల్ యాప్ ద్వారా సిసి కెమెరాల దృశ్యాలను వీక్షించే అవకాశం ఉందన్నారు. గ్రామాల్లో సిసికెమెరాలు భద్రపరచుకుంటే దొంగలను అట్టెపట్టివేయ వచ్చన్నారు. కాలనీల్లో అనుమానస్పందంగా తిరిగే వారి వివరాలు తెలుసుకొని తక్షణమే 100కు స్థానిక సిఐ, ఎస్‌ఐలకు తెలియజేయండి. రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ గస్తీ మరింత కఠినతరం చేశామన్నారు. జిల్లాలో 24 ఇన్‌టు 7 గస్తీ నిర్వహి స్తారన్నారు. డిఎస్పీ, సిఐ, ఎస్‌ఐలతో పాటు 8 బ్లూకోర్స్,మొత్తం 120 మంది జిల్లాలో గస్తీని నిర్వహిస్తారని చెప్పారు. ప్రజలు నిబంధనలు పాటిస్తు పోలీసులకు సహకరించాలన్నారు.



# యధేచ్ఛగా చెరువుల తవ్వకాలు..!

- ఒకేరోజు రెండు చెరువులను తవ్విన అక్రమార్కులు
- అనుమతులు లేకుండా చెరువుల అక్రమ తవ్వకాలు
- జెసిబి,పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో రవాణా
- నిత్యం తవ్వుతున్నా చోద్యం చూస్తున్న అధికారులు
- చర్యలు తీసుకోవాలంటున్న గ్రామస్తులు

మంత్రాలయం మండలంలోని చెరువులను అక్రమార్కులు యధేచ్ఛగా తవ్వేస్తున్నారు. ఎండాకాలం కావడంతో చెరువులలో నీరులేక ఎండిపోవడంతో అక్రమార్కులకు చెరువులు కాసులు కురిపించే కల్పతరువుగా మారాయి. తెల్లవారిందే తరువాయి చెరువులలో జెసిబిలు,ట్రాక్టర్లు గరుసును తవ్వుతూ నాట్యమాడుతున్నాయి. పదుల సంఖ్యలో ట్రాక్టర్లు అక్రమంగా గరుసును రవాణా చేస్తూ పంచాచయతీ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు.

**మంత్రాలయం,ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** మంగళవారం మండల పరిధిలోని వగరూరు చెరువు, రచ్చుమర్రి, సుంకేశ్వరి గ్రామాల మధ్యఉన్న బసలదొడ్డి చెరువులో అక్రమార్కులు ఒకేరోజు రెండు చెరువులను తవ్వారు.చెరువల తవ్వకాలలో మనల్ని ఎవడ్రా ఆపేది అంటూ అక్రమార్కులు అధికారులకు సవాల్ విసురుతున్నారు.ఆయా గ్రామాల్లో గరుసును రూ.1500 నుండి రూ.2000 వరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.గరుసును కానీ ఎర్రమట్టిని కానీ రవాణా చేయాలంటే మైనింగ్ శాఖ,రెవిన్యూ శాఖ,పోలీస్ శాఖ,పంచాయతీ అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నాయి.పంచాయతీకి చలానా కట్టి రవాణా చేసుకోవాలి.అయితే ఈ అక్రమార్కులు మాత్రం ఏ శాఖ అధికారులతో ఎటువంటి అను మతులు తీసుకోవడం లేదు.తద్వారా పంచాయతీకి ఒక్క రూపాయి కూడా చలానా కట్టకుండా పంచాయతీ ఆదాయానికి భారీగా గండి కొడుతు న్నారు.ఇంత జరుగుతున్నా అధి కారులు మాత్రం అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో అక్రమార్కులు యధేచ్ఛగా వగరూరు చెరువులో గరుసును తవ్వడంవలన చెరువుకు భారీగండి పడి చెరువులోని నీరు గ్రామంలోకి వచ్చి గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడ్డారు. ఆయా గ్రామాల నాయకుల అండదండలతోనే అక్రమార్కులు మండలంలోని చెరువులను యధేచ్ఛగా తవ్వేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై తహశిల్దార్ చంద్రశేఖర్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా మేము ఎవరికీఅనుమతులు ఇవ్వలేదని అక్రమంగా గరుసు కానీ, ఎర్రమట్టి కానీ తరలిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.



# జగనన్న లేఅవుట్‌లో అన్ని వసతులు కల్పించండి..

**- చెత్త నుంచి సంపద కేంద్రాలు రావాలి : జిల్లా కలెక్టరు**

**నంద్యాల, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** జగనన్న లేఅవుట్‌లలో ఇళ్ళ నిర్మాణాల పురోగతితో పాటు నీటి సరఫరా, డ్రైనేజి, అంతర్గత రోడ్లు, మౌలిక వసతులు కల్పించాలని అధికారులను జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అదేశించారు. మంగళవారం విసి కానఫ్రరెన్స్ ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జగనన్న కాలనీలో అడిగినవారికి వెంటనే విద్యుత్ కనెక్షన్ మీటరు ఇవ్వాలని ఏపీఎస్‌పిడిసిఎల్ అధికారులను అదేశించారు. గ్రామ వార్డు సచివాలయాల్లో పెండింగ్‌లో ఉన్న సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు అయిస్మాన్‌భారత్ సర్వే ప్రగతి వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. పుట్టిన పిల్లల అధార్ నమోదు, పుట్టిన తేది ధృవీకరణ, 6 నుంచి 19 సంవత్సరాల గ్రాస్ ఎన్‌రోల్‌మెంటు డేటా, గర్భిణి స్త్రీల హెల్త్‌చెకప్‌తో పాటు అయుస్మాన్‌భారత్ సర్వేం 72 శాతం పూర్తి అయిందని మిగిలిన 28 శాతాన్ని వారంరోజుల్లో పూర్తిచేసి నివేదిక అందజేయాలని కలెక్టరు అదేశించారు. పాములపాడు, ప్యాపిలి, బేతంచెరల , బనగానపల్లె, నంద్యాల అర్బన్, గడివేముల తదితర మండలాల ప్రగతి తక్కువగా ఉందని ఎంపీడిఓలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల యూనిట్ల పనితీరును అభివృద్ధి చేయాలన్నారు. అమృత్ సరోవర్ కింద గుర్తించిన చెరువులను అభివృద్ధి చేయాలన్నారు.




గ్రామీణ ఉపాధి హామి కింద పనులను లక్ష్యం మేరకు కూలీలకు పనులు కల్పించాలని ఎపీడిలను అదేశించారు. స్పందన ఫిర్యాదులకు సంబంధించి ప్రజలు సంతృప్తి చెందేస్థాయిలో పరిష్కరించాలని కలెక్టరు అధికారులను అదేశించారు. ఈవిసిల్లో జడ్పీ డిప్యూటి సిఇఓ సుబ్బారెడ్డి, డిఎల్‌డిఓ జనార్ధన్, హౌసింగ్ పిడి రామశేషు, డిఆర్‌డిఏ పిడి శ్రీదర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్‌ఈ మనోహార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# గడపగడపలో ఒకేఒక్కడు..!

- ఎమ్మెల్యే కార్యక్రమానికి దూరంగా.. బైరెడ్డి సిద్ధార్థవర్గం
- వైకాపా అధిష్టానం పెద్దలు ఎక్కడ?

**మిడుతూరు, ఏప్రిల్18, ప్రభాతవార్త ;** వెంట ఎవరు వచ్చారు... ఎవరైనా నాయకులు వెంట వస్తున్ననరా అనేది నాకు ముఖ్యం కాదు. సీఎం జగన్ చెప్పాడు, నేను ఇంటింటికి తిరుగుతున్నా... ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలు అందాయా లేదా అంటూ ప్రజలను అడుగుతున్నా... నాకు పార్టీ ఆదేశాలు ముఖ్యం అన్న చందంగా ఎమ్మెల్యే తొగరు ఆర్థర్ గడపగడప కార్యక్రమంలో ఒకేఒక్కడుగా అన్నచందంగా తిరుగుతూ ఉన్నాడు. మండలంలోని పీరుసాహెబ్‌పేట గ్రామం అధికార పార్టీకి మెజార్టీ గ్రామం. అయితే మంగళవారం పీరుసాహెబ్‌పేట గ్రామంలో ఎమ్మెల్యే తొగరు ఆర్థర్ ఆధ్వర్యంలో గడపగడప కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతూ లేని వారి ఇళ్లను దాటుతూ ఉన్న వారిని పలకరిస్తూ ముందుకు కదులుతున్నారు. కాగా అంత మెజార్టీ గ్రామంలో వైకాపా అధికార పార్టీకి చెందిన ఒక్క నాయకుడు గానీ, కార్యకర్త గానీ గడపగడపలో ఎమ్మెల్యే వెంట నడవలేదు. ఈ కార్యక్రమాన్ని గ్రామంలో ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి వర్గం పూర్తిస్థాయిలో బహిష్కరించారా? చూస్తుంటే ప్రస్తుత పరిస్థితి అలాగే ఉన్నట్లు కనపడుతుంది. ఎమ్మెల్యే మాత్రం వాలంటీర్లను, అధికారులను, ఇతర గ్రామాలు చెందిన కొందరు వైకాపా నాయకులు వెంటరాగా... ఇంటింటికికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించారు. అసెంబ్లీ ఎన్నికల అతి సమీపంలో ఉన్నాయి. సమయం లేదు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల కథన ఉత్సాహంతో రంకెలు వేస్తుంది. ఇలాంటి సమయంలో ఇలాంటి పరిస్థితులను వైకాపా అధిష్టానం



పెద్దలు గమనిస్తునానన్రా... వారు ఎక్కడ? చివరి నిమిషంలో పార్టీ కోసం పని చేయాల్సిందే అంటూ పార్టీ పెద్దలు ఆదేశిస్తే కింది క్షేత్రస్థాయిలో నాయకుల్లో,వారి మనసులో ఉన్న అభిప్రాయాన్ని వారు అనుకున్నంత సులభంగా మార్చుకోగలరా..? ఎన్ని పథకాలు ప్రవేశపెట్టి అమలుపరిచినా ప్రజలకు సరైన అవగాహన కల్పించలేకపోతే భారీ మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఎదురయ్యే అవకాశం ఉందని పలువురు అంటున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో వైకాపాలో నాయకుల మధ్య నెలకొన్న రాజకీయ చిచ్చు ఏస్థాయిలో ఉందో ప్రజలకు తెలుసు. నియోజకవర్గంలో ప్రధానంగా వైకాపాలో నెలకొన్న వర్గపోరు పైనే చర్చ ఉంటుందే గానీ తెలుగుదేశం పార్టీ పైన చర్చనే ఉండదు. ఇప్పటికైనా వైకాపా అధిష్టానం పెద్దలు మేలుకోకపోతే భవిష్యత్‌లో జరగబోయే పరిణామాల వల్ల ఎలాంటి ఫలితాలు వస్తాయో ఊహించలేని పరిస్థితి. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు తలముడిపి సిద్ధారెడ్డి, చెరుకుచర్ల రఘురామయ్య, సీతారాముడు, గోవర్ధనరెడ్డి, ఇనయతుల్లా, గోపాలరెడ్డి, ఎస్ఐ మారుతిశంకర్, ఎంపీడీఓ జీఎన్ఎస్ రెడ్డి, తహసీల్దార్ సిరాజుద్దీన్, వ్యవసాయ అదికారి పీరునాయక్, ఈఓపీఆర్‌డీ ఫకృద్దీన్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంతోష్ నాయక్ మృతిపై పూర్తి విచారణ జరుపుతాం :ఎస్.టి కమీషన్ చైర్మన్

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్18,ప్రభాతవార్త :** గిరిజనుడైన సంతోష్‌నాయక్ మృతిపై పూర్తి స్థాయిలో విచారణ జరుపుతామని ఏపి రాష్ట్ర ఎస్.టి కమీషన్ చైర్మన్ కుంభ రవిబాబు వెల్లడించారు. మంగళవారంనాడు సంతోష్ నాయక్ మృతిపై సమగ్రస్థాయిలో విచారించేందుకు ఎస్.టి కమీషన్ చైర్మన్ కుంభ రవిబాబు,సభ్యులు శంఖర్‌నాయక్ శ్రీశైలంకు వచ్చారు. ఈ సందర్భంగా వారికి అతిది గృహం వద్ద శ్రీశైలం దేవస్థానం ఈఓ ఎస్.లవన్న, ఆత్మకూరు ఆర్‌డిఓ ఎన్.దాసు,శ్రీశైలం మండలం తహశీల్దార్ రాజేంద్రసింగ్,ఐటిడిఏ ఏపిఓ మురళీధర్,చెంచులక్ష్మి సోసైటి వ్యవస్థాపకులు బలమూర్ పరమేశ్వర్ తదితరులు పూల బోకేలతో,శాలువాలతో సత్కరించి ఆహ్వానం పలికారు. తదుపరి చైర్మన్ సంతోష్‌నాయక్ మృతికి గల కారణాలపై శ్రీశైలందేవస్థానం ఈఓ ఎస్.లవన్న, శ్రీశైలం మండల తహశీల్దార్ రాజేంద్రసింగ్,శ్రీశైలంప్రాజెక్టు అసుపత్రి వైద్యులు రజిని,సర్కిల్ ఇన్స్‌పెక్టర్ దివాకర్‌రెడ్డి,ఐటిడిఏ ఏపిఓ మురళీధర్‌తో సమావేశం నిర్వహించి వివరాలు అడిగితెలుసుకున్నారు. తదుపరి మృతుని తల్లి,తండ్రిని కలుసుకోని వారిని పరామర్శించి వివారాలు అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కుంభ రవిబాబు విలేఖర్లతో మాట్లడుతూ




గిరిజనుడు హత్యకాబడి అరచాకాలు సృష్టిస్తున్న కొందిమంది వ్యక్తులను కేసును నీరుకార్చే విధంగా పోలిసులు వ్యవహరించడం అనేది చాల దురదృష్టకరం అని అన్నారు. ఈ విషయంను రాష్ట్ర ఎస్.టి కమీషన్ చాల సీరియస్‌గా తీసుకొవడం జరుగుతుందని చెప్పారు. ఈ కేసు విషయంలో దర్యాప్తు అదికారిగా విచారణకు హాజరు కావలసిన డి.ఎస్.పి హాజరుకాకపోవడంపై పోలిస్‌శాఖ వారిపై చైర్మన్ మండిపడ్డారు. సంతోష్ నాయక్‌ని కోట్టి చంపేసి ఉరివేసినట్లు చాల సాక్ష్య ఆదారాలు కనిపిస్తున్నాయని తెలిపారు. పోలిస్‌శాఖవారు చేప్పే ఆదారాలు ఒక్కటి కూడా నిరిపించే విధంగా లేవన్నారు. మృతుడికి ఓంటి నిండ గాయాలున్నాయని,తలపై బలమైన గాయం అయిందని ఉరి వేసుకున్న వ్యక్తికి ఈ విధంగా గాయలు ఎందుకు అవుతాయని సిఐ దివాకర్‌రెడ్డిని ప్రశ్నించారు. ఒక గిరిజనుడు చనిపోయిన తరువాత ఆ తల్లి,తండ్రులు పిర్యాదు చేస్తే ఎఫ్.ఐ.ఆర్‌లో ఎస్.సి,ఎస్.టి కేసు నమొదు చేయాలి వెంటనే అరెస్ట్ చేయాలి ఇవేమి జరగలేదు అన్నారు. కేసు నమొదు చేసి తరువాత విచారణ జరపాలి రిపోర్టు ఆదారంగా తరువాత జరిగే చర్యలను ఉపక్రమించాలని వ్యాక్యనించారు. ఈ విషయంపై జిల్లా ఎస్.పి తో కూడా మాట్లడటం జరిగిందని తెలిపారు. వారికి కూడా చెప్పాము విచారణలో ఎటువంటి తప్పిదం జరిగినా రాష్ట్ర ఎస్.టి కమీషన్ చూస్తు ఊరుకుండదని తెలిపారు. ఎందుకంటే గిరిజనులకు సంబందించి రాజ్యాంగ పరమైన హక్కులను కాపాడడమే కాకా గిరిజనుల జీవితాలను కాపాడడం ఈ కమీషన్ యొక్క ప్రదానమైన భాధ్యత అని వివరించారు. అదే విధంగా పోలిస్ ఆదికారులు ఎవరైతే ఈ కేసును

## ముసలిమడుగులో గడ్డివాము ధగ్దం రూ.50వేలు ఆస్తి నష్టం

**కొత్తపల్లి,ఏప్రిల్ 18,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముసలిమడుగు గ్రామంలో వ్యవసాయం కళ్ళంలో చెత్త అంటుకొని నిప్పురవ్వలు ఎగిరి సమీపంలో ఉన్న ఒక పూరిగుడిసె మీద, గడ్డివాము మీద పడడంతో పెద్దమంటలు చెలరేగాయి. గుడిసెపై మంటలను ఆర్పుతుండగా గడ్డివాముపై మంటలు చెలరేగి పూర్తిగా కాలిపోయింది. స్తానికులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించగా సాధ్యం కాకపోవడంతో అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. ఆత్మకూరు అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. దాదాపు రూ.50వేలు నష్టం జరిగినట్లుగా భాదితుడు తెలిపారు.

**పనిచేయని హెల్ప్ లైన్:** ఏద్దైన ప్రమాదం సంభధించినపుడు హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇస్తారు. కాని ముసలిమడుగులో గడ్డివామ, పూరిగుడిసె కాలిన సంఘటనను తెలిపేందుకు 101 హెల్ప్‌లైన్ ఎన్ని సార్లు ఫోన్ చేసిన కలువకపోవడంతో అగ్నిమాపక సిబ్బంది ఫోన్ తెలుసుకొని పోన్ చేసేలోగా ఆలస్యం అయిందని గడ్డి పూర్తిగా ధగ్దం అయిందని స్తానికులు తెలిపారు.



## ప్రభుత్వ చేతగాని తనానికి ప్రజలు ఇదేం ఖర్మ అభిప్రాయానికి వచ్చారు.

**నంద్యాల న్యూసిటి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** కడపలోని పుత్త ఏస్టేట్ బిల్డ్ అఫ్ సర్కిల్ నందు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జోన్-5 సమీక్ష సమావేశం నిర్వహించి ఇదేం ఖర్మమన రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి టిడిపి బిసి సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్, జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ వై నాగేశ్వర్‌యాదవ్, టిడిపి జాతీయ, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ,మండల నాయకులు, ఇంచార్జీలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈసందర భ్ంగా యాదవ్ మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మహిళలపై బీస్, బడుగు, బలహీనవర్గాలపై టిడిపి నాయకులపై కార్యకర్తలపై వేదింపు చర్యలు ఎక్కువవయ్యాయని వారికి అడ్డుపడితే వారిపై తప్పుడు కేసులు బనాయించి ఇబ్బదులకు గురిచేయడం జరుగుతుందనా న్నరు. రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కాకుండా రాజారెడ్డి రాజ్యాంగాన్ని ఈ వైసీపీ ప్రభుత్వం అమలుచేస్తుందని విమర్శించారు. టిడిపి అధికారలో లేకపోయినా ఎక్కడికక్కడ అన్నక్యాంటిన్లు ఏర్పాటుచేస్తే ఈ ప్రభుత్వం ఓర్వలేక వాటిని సైతం కూలి చ్వేసి పేదల పొట్టకొట్టారన్నారు. ఈప్రభుత్వానికి బుద్ధిచెప్పె రోజు త్వరలో ఉందని ప్రజలు ఇదేం ఖర్మ మన రా ష్ట్రానికి అనే అభిప్రాయంలోకి వచ్చారని త్వరలో ఈప్రభుత్వానికి బుద్దిచెబుతారని పేర్కొన్నారు.

## ఏపీజేఏసి అధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికుల ధర్నా

**నంద్యాల విద్య, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** ఏపీజేఏసి అమరావతి రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన ఉద్యమంలో భాగంగా మంగళవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల కాంట్రాక్టు, ఔట్‌సోర్సి ంగ్ సిబ్బంది, సిపిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికై కృష్ణదేవరాయ విగ్రహం ఎదురుగా ధర్నాచౌక్ మ్యూజియం దగ్గర కార్యక్రమాన్ని ఏపీజేఏసి అమరావతి కర్నూలు జిల్లా చైర్మన్ ప్రధాన కార్యదర్శి గిరి కుమార్‌రెడ్డి కె వై కృష్ణ నాయకత్వంలో నిర్వహించారు.ఈధర్నాలో సభ్యసంఘాల నాయకులు, నాగరమణయ్య, రవీంద్రారెడ్డి, శంకర్ నాయక్, శోభ సువర్ణమ్మ, సూరిబాబు, ప్రభుత్వ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేటి మహిళలే రాజకీయ సారధులు - వారి అభ్యున్నతే టిడిపి ధ్యేయం

**నంద్యాల విద్య, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ కడపలో జోన్-5 సమీక్ష సమావేశంలో నంద్యాల జిల్లాకుచెందిన తెలుగు మహిళ నాయకులు, కౌన్సిలర్లు ఆకర్శణీయంగా నిలిచారు. నంద్యాల జిల్లా నుంచి టిడిపి నాయకుల ఆధ్వర ్యంలో మున్సిపల్ కౌన్సిలర్లు జైనాబి, శ్రీదేవి, నసీరా బేగంతోపాటు వందలాది మంది మహిళలు సమీక్ష సమావేశానికి తరలివెళ్లారు. ఈసమావేశంలో మహిళలు వైసీపీలో ఎదురొ ్కంటున్న సమస్యలను నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. నంద్యాల జిల్లాలో టిడిపి హయాంలోజరిగి అభివృద్ధి తప్పా ఈ నాలుగు సంవత్సరాల కాలంలో వైసీపీ ప్రభుత్వం అరాచక పాలనకు ఆదర్శమయిందన్నారు. సైకో పోవాలి, సైకిల్ రావాలని అనే నినాదంతో కడపలో జరిగిన సమీక్ష సమావేశంలో మహిళలు నినాదాలు చేశారు. పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డితో కలిసి ఈప్రాంత సమస్యలను రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయానికి మహిళలంతా కలిసి కట్టుగా కృషిచేసి కర్నూలు, నంద్యాల జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో టిడిపి గెలుపునకు విజయానికి కృషిచేస్తామన్నారు. క్లస్టర్స్, యూనిట్ ఇంచార్జీలతో ఏర్పాటు చేసిన సమావేశం విజయవంతం అయినట్లు వారు పేర్కొన్నారు.

## జగనన్న పథకాలతో లబ్ధి పొందుతున్నాం

**నంద్యాల హస్పటల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** జగనన్న పథకాలతో లబ్ధిపొందుతున్నామని వెంకటాచలం కాలనీ ప్రజలు పేర్కొన్నట్లు కన్వీనరు పులిప్రకాష్ తెలిపారు. నంద్యాల పట్టణం 38వ వార్డులోని వెంకటాచలం కాలనీలో మంగళవారం జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమాన్ని వైకాపా వార్డు కన్వీనరు పులిప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కాలనీలోని ఇంటింటికి తిరుగుతూ జగనన్న మా భవిష్యత్తు స్టిక్కర్లను అతికించారు. ఈసందర్భంగా కన్వీనరు పులి ప్రకాష్ మాట్లాడుతూ వార్డు ఇంచార్జి జాకీర్ హుస్సేన్ నేతృత్వంలో ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఇంతవరకు ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన విషయాన్ని ప్రజలను అడిగి తెలుసుకుని ఏమైనా సమస్యలు ఉన్నాయా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికి పాదయాత్రలో ఇచ్చిన హామీలన్ని నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే చెందుతుందని ముఖ్యమంత్రి అందజేస్తున్న సంక్షేమ పథకాలు మాకు ఎంతో ఆసరాగా ఉంటున్నాయని జగనే మా నమ్మకం భవిష్యత్తు అని లబ్ధిదారులు చెబుతున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం విజయం సాధించేలా ఆశీర్వదించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ఖాన్, అబ్దుల్లా, గృహసారధులు, సచివాలయం కన్వీనర్లు, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

## పాఠశాలకు ప్రొజెక్టర్ పంపిణి

**కర్నూలు న్యూసిటి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** కల్లూరు మండల పరిధిలోని బస్తిపాడు గ్రామంలో ప్రైవేట్ పాఠశాల అయిన మునిసాయి పాఠశాల విద్యార్థులకు విద్యను అభ్యసించేందుకు స్కూల్‌యాజమాన్యం కొరిక మేరకు ప్రొజెక్టర్ పంపిణి చేసినట్లు అక్షయ శ్రీ ఫౌండేషన్ అధినేత నాగార్జున తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఈప్రొజెక్టర్‌ను సద్వినియోగం చేసుకోని మెరుగ్గా పాఠాలు అర్థం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలకు ఇంకా ఏమైనా సహకారం కావాలంటూ ఎల ్లప్పుడు అందుబాటులో ఉండి సేవ చేసుకుంటామని ఆయన తెలిపారు. అనునిత్యం ఫౌండేషన్ అధ్వర్యంలో అనాధలకు అన్నదానం, అనాథ స్కూల్ పిల్లలకు బుక్కులు, పెన్సిళ్లు, పెన్నులు, పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజాసేవలో ఫౌండేషన్ ద్వారా సేవ చేసేందుకు నిత్యం నాకు అండగా ఉంటున్న ఫౌండేషన్ మెంబర్స్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మనిషి సాయి పాఠశాల యజమాని ప్రిన్సిపాల్, చిరంజీవి ఫౌండేషన్ వైస్ ప్రసిడెంట్ రవికుమార్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాల విభజనతో ఆర్థికంగా నష్టపోయిన కర్నూలు జిల్లా

**క్రిష్ణగిరి,ఏప్రిల్18,ప్రభాతవార్త :** జిల్లాల పునర్విభజనతో కర్నూలు జిల్లా ఆర్థికంగా వనరుల పరంగా నష్టపోయిందని యువగళం పాదయాత్రలో జిల్లా తెదేపా నాయకులు పత్తికొండ తెదేపా ఇంచార్జ్ కెఇ శ్యాంబాబు,జిల్లా కార్యనిర్వాహక కమిటీ సభ్యులు ఆలంకొండ నబీసాహెబ్ జాతీయ ప్రధానకార్యదర్శి నారాలోకేష్ దృష్టికి తీసుకొని వచ్చారు.కర్నూలు నుంచి నంద్యాల జిల్లా విడిపోయిన తర్వాత మైనింగ్ కంపెనీలన్నీ పేరెన్నికగన్న దేవాలయాలు శ్రీశైలం,అహోబిలం,యాగంటి,మహానంది నంద్యాల జిల్లాలోకి పోయాయన్నారు.నల్లమల పారెస్టు మొత్తం నంద్యాల జిల్లాకే పోయిందన్నారు.అలాగే సాగునీటి ప్రాజెక్టులన్నీ ఎస్సార్‌బీసి,తెలుగుగంగ,కెసికెనాల్ పోయాయన్నారు.దీంతో కర్నూలు జిల్లా ఆదాయవనరులు లేని జిల్లాగా మారిపోయందన్నారు.కర్నూలు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చి గుండ్రేవుల వేదవతి హంద్రీనీవ ప్రాజెక్టు ద్వార రిజర్వాయర్లను నిర్మించి రైతాంగానికి సాగునీరు అందించాలని వారు లోకేష్ దృష్టికి తీసుకుని వచ్చారు.

## అంబులెన్స్ మహిళ ప్రసవం

:- తల్లి,బిడ్డను కాపాడిన 108సిబ్బంది

**హొళగుంద,ఏప్రిల్ 18,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో రంగమ్మ అనే మహిళ పురిటినొప్పులతో హొళగుంద ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. అయితే అక్కడ వైద్యులు పరీక్షించి ఆదోని,బళ్లారి ఆసుపత్రులకు రెఫర్ చేశారు. మహిళ బంధువులు అరవింద ఎమర్జెన్సీ మెడికల్ సర్వీస్ 108కి సమాచారం ఇవ్వగా స్పందించిన 108 సిబ్బంది పైలెట్ ఉప్పరి నరేష్ సహాయంతో హొళగుందకు చేరుకుని ఈఎంటిబికె యల్లయ్య అత్యవసరంగా ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని 108లో బళ్లారి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మహిళకు పురిటినొప్పులు ఎక్కువ కావడంతో దారి మధ్యలోనే 108సిబ్బంది ప్రసవం చేశారు. గర్భాశయంలో ఉన్న ఆడశిశువు ఎదురుకాళ్లతో అతికష్టంగా జన్మించినప్పటికీ శిశువు గర్భాశయంలోనే ముమ్మినీరు మింగడంతో శిశువుకు ఎటువంటి కదలిక లేకనప్పటికి 108ఏఈఎంఎస్ విధులు నిర్వహిస్తున్న ఈఎంటి మల్లయ్య సెక్షన్ ట్యూబ్ నోటిలో వేసి శిశువును కాపాడారు. ఇలా ప్రసవం చేయడం 8వ సారి అని ఈఎంటి బికె మల్లయ్య తెలిపారు. ఇలాంటి సేవలు అందించడం వలన గర్వపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఇలాంటి సేవలు చేసేందుకు 24గంటలు అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా మహిళ బంధువులు 108సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆశావర్కర్ ఆత్మహత్యాయత్నంపై డిఎంహెచ్ఓ విచారణ

**నందికొట్కూరు,ఏప్రిల్ 18,ప్రభాతవార్త:** ఇటీవలే ఎఎన్ఎం వేదింపులు తాళలేక ఆశా వర్కర్ నజ్మున్నిసా ఆత్మహత్యాయత్నానికి పాల్పడిని సంఘటనపై నంద్యాల జిల్లా వైద్యాధికారి డా.వెంకటరమణ విచారణ చేశారు. మంగళవారం పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్యా కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఆశావర్కర్ సంఘటనపై విచారణ చేశారు. విచారణ పూర్తి అయిన వెంటనే తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలు

**దేవనకొండ,ఏప్రిల్ 18,ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడిన సంఘటన మంగళవారం మండలంలోని కుంకనూరు క్రాస్ రోడ్డు వద్ద చోటు చేసుకుంది. వివరాల మేరకు ఇలా వున్నాయి. కుంకనూరు గ్రామానికి చెందిన బోయ సుంకయ్య,బోయ వెంకటేష్,ముంతా వీరేష్ అనే యువకులు బైక్‌పై తమ స్వగ్రామానికి వెళుతుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో ముగ్గురు తీవ్ర గాయాలపాలయ్యారు. వీరిని చికిత్స నిమిత్తం 108ద్వారా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు దేవనకొండ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామన్నారు.

## జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 20న ఇఫ్తార్ విందు

**నంద్యాల టెక్కె, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేది గురువారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి సయీద సబిహ పర్వీన్ తెలిపారు. నంద్యాల జిల్లా సర్వోన్నతాధికారి డా.మనజీర్ జిలానీ సామూన్ అధ్యక్షతన జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బొమ్మలసత్రం రోడ్డులోని ఆర్‌కే కన్వెన్షన్ సెంటర్‌లో గురువారం సాయంత్రం 6.30గంటలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు సంక్షేమాధికారి తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనస భ్యులు, శాసనమండలి సభ్యులతోపాటు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ముస్లిం పెద్దలు హాజరవుతారని కావున ముస్లింలు ఇఫ్తార్ విందులో పాల్గొనాలని మైనార్టీ సంక్షేమాధికారి సయీద సబిహ పర్వీన్ కోరారు.

## సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టడంలో అవోపా ముందుంటుంది

- అవోపా ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**ఆదోనిలీగల్, ఏప్రిల్18, ప్రభాతవార్త ;** సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టడంలో అవోపా ఎల్లప్పుడూ ముందుంటుందని అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం అవోపా(ఆవర్యవైశ్య అఫీషియల్ ్స అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్) మహిళా విభాగ్ ఆధ్వర్యంలో మహిళా విభాగ్ చైర్మన్ ఆరవేటి నిర్మల జన్మదిన సందర్భంగా 2 వేల మందికి పైగా ఉచిత మజ్జిగ పంపిణీ చేపట్టినట్లు ఆయన చెప్పారు. ఈ చల్లని మజ్జిగ ఎంతోమంది బాటసారుల దాహార్తి తీర్చి ఎండకు ఉపశమనం కలిగించిందన్నారు. ఇలాంటి సేవలు మరిన్ని చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీధర్, రఘు, అవోపా మహిళా విభాగ్ అధ్యక్ష కార్యదర్శి, కోశాధికారులు సంగీత, మమతాశ్రీ, హిమబిందు, ఈసీ మెంబర్లు ఈరన్న, కౌశిక్, రాజగోపాల్, రాఘవేంద్ర, గీత, శోభ, సంధ్య, యశోద, లావణ్య, ముక్త, రాజేశ్వరి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు చదువులో రాణించాలి... చదువుతోనే ఉజ్వల భవిష్యత్‌సాధ్యం ; ఎంఈఓ

**ఆదోనిటౌన్, ఏప్రిల్18, ప్రభాతవార్త ;** ప్రతిఒక్కరు చదువులో రాణించాలని, చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని ఎంఈఓ శివరాములు సూచించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక న్యూచైతన్య కాలనీలోని వాగ్దేవి పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ఉల్లాసంగా, ఉత్సాహంగా సినిమాల పాటలు, కూచిపుడి, భరతనాట్యం, దేవతల అలంకారంలో నృత్యం చేసి అలరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ నేటికాలంలో చదువుకు ప్రాముఖ్యత ఉందన్నారు. పోటీ ప్రపంచంలో రాణించాలంటే చదువుతోనే విజ్ఞానం అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణతో మెలగాలని, పెద్దలను గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సకాలంలో విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించండి

**ఆదోనిలీగల్, ఏప్రిల్18, ప్రభాతవార్త ;** విద్యుత్ వినియోగదారుల సమస్యలను సకాలంలో పరిష్కరించాలని తిరుపతికి చెందిన విద్యుత్‌శాఖ టెక్నికల్ డైరెక్టర్ ఎన్‌వీఎస్ సుబ్బరాజు పేర్కొన్నారు. మంగళవారం ఆదోనిలోని విద్యుత్ డీఈ కార్యాలయంలో ఈఈ సుధాకర్‌కుమార్ ఆధ్వర్యంలో డివిజనల్ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టెక్నికల్ డైరెక్టర్‌తో పాటు కర్నూలు విద్యుత్ ఎస్‌ఈ ఉమాపతిలు మాజరై మాట్లాడారు. విద్యుత్ సంబంధిత సమస ్లయయు ఏమైనా ఉంటే 1912కు అనే నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. విద్యుత్‌శాఖకు సంబంధించిన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పురుషోత్తం, ఆయా ప్రాంతాలకు సంబంధించిన డిప్యూటీ ఈఈలు నాగేంద్రప్రసాద్, విశ్వశాంతి స్వరూప్, ఎన్‌వీ రాఘవేంద్రరావు, రామకృష్ణ, డివిజన్‌స్థాయి ఏఈలు, ఏఏఓలు, టెక్నికల్ ఏఈఈలు రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డు షాపులకు వేలం

**కర్నూలు అర్బన్, ఏప్రిల్, 18, ప్రభాతవార్త :** కర్నూలు మార్కెట్ యార్డ్ నందు మార్కెట్ యార్డ్ కి సంబంధించిన కమర్షియల్ షాపులకు వేలం పాట జరిగినది. మొత్తం 15 షాపులకు వేలంపాట జరిగినది . ఈ వేలంపాటకై మొత్తము 217 అప్లికేషన్లు రావడం జరిగింది.పెద్ద షాపులు చిన్న షాపులు కలిపి పెద్ద షాపులకు రూ.11,500 అద్దె నిర్ణయించడం జరిగింది. చిన్న షాపులకు రూ.5300 అద్దెగా నిర్ణయించడం జరిగింది. ఈ రకమైన అద్దెలతో వేలంపాట మొదలవడం కనీ విని ఎరగని రీతిలో అందరిని ఆశ్చర్యాన్ని గురిచేసింది. పెద్ద షాపులు రూ.42,000 పైగా పలకడం చిన్న షాపులు సైతం రూ.30 వేలు దాటి వేలంపాటలో పాడుకోవడం జరిగింది . అద్దె మరియు 18 శాతం జీఎస్టీ కట్టుకోవాల్సి ఉంటుంది. సంవత్సరానికి ఒకసారి ఐదు శాతం గా అద్దె పెంచడం జరుగుతుంది మరియు దానికి జీఎస్టీ అదనంగా కట్టుకోవాల్సి ఉంటుంది. వేలం పాటలో షాపు సొంతం చేసుకున్న వాళ్లకు ఐదు సంవత్సరముల అగ్రిమెంటు నిర్ణయించడం అయింది. వేలం పాట పాడిన వాళ్లకు సైతము ఐదు సంవత్సరాల తర్వాత రెన్యువల్ ఏమీ ఉండకపోగా తిరిగి కొత్తగా రీ టెండర్ వేయడం జరుగుతుందని మార్కెట్ యార్డ్ అధికారులు పేర్కొన్నారు. ఈ వేలం పాటలో పాల్గొని షాపులను సొంతం చేసుకున్న వాళ్లకు వారంలోగా షాపులు మరమ్మత్తు చేసి వాళ్లకు ఇవ్వడం జరుగుతుందని మార్కెట్ యార్డ్ అధికారులు పేర్కొన్నారు.

## ప్రసూతి,శిశు మరణాలు తగ్గాలి - కలెక్టర్ డా.సృజన



**కర్నూలు, ఏప్రిల్, 18, ప్రభాతవార్త :** ప్రసూతి మరణాలు మరియు శిశు మరణాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ డా.గుమ్మళ్ళ సృజన వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ అంశాలపై వైద్యాధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలలో జరిగినటువంటి ప్రసూతి మరణాలు మరియు శిశు మరణాలకు సంబంధించి ఎక్కువ మంది చనిపోవడానికి గల కారణాలు, ఎన్ని రోజులలో చనిపోయారు వాటికి సంబంధించిన ప్రతి ఒక్క కేసును వచ్చే సమావేశానికి నివేదికల రూపంలో తీసుకొని రావాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.రామ గిడ్డయ్యను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గర్భవతులకు ఐ సి డి ఎస్ ద్వారా పౌష్టికాహారము మరియు గుడ్లు ఇచ్చినప్పటికీ కూడా ఇటువంటి మరణాలు ఎందుకు సంభవిస్తున్నాయి, వారికి పౌష్టికాహారము మరియు కోడిగుడ్లు అందుతున్నాయా, ఒకవేళ వారికి అందిన కూడ లోపాలు ఎక్కడున్నాయి అనే అంశంపై సంబంధిత అధికారులు శ్రద్ధ పెట్టాలన్నారు. గర్భవతి మహిళలు రిజిస్టర్ అయ్యారా లేదా చూసే విధంగా కూడ చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయాలు వచ్చిన తర్వాత రిజిస్ట్రేషన్లు పెరిగాయా లేదా అని డాక్టర్ రామ గిడ్డయ్య ను అడిగి తెలుసుకున్నారు. డెలివరీ కి సంబంధించి ఇన్స్టిట్యూషనల్ డెలివరీ తగ్గాయా హోమ్ డెలివరీ తగ్గిపోయాయ ఒకవేళ జరుగుతుంటే ఏ ప్రాంతాలలో జరుగుతున్నాయి అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఫ్లోరోసిస్ కి సంబంధించి ఫ్లోరోసిస్ ప్రభావిత ప్రాంతాలకు సంబంధించిన నివేదికలు ఇవ్వాలని అలాగే ఆ ప్రాంతాలలో ప్రొటెక్టెడ్ వాటర్ ఇస్తున్నారా లేదా అని ఆర్డబ్ల్యూఎస్ వారి నుండి నివేదికలు తెప్పించుకొని పది రోజుల్లో సమర్పించాలని జిల్లా కలెక్టర్ డిఎంహెచ్వో డా.రామగిడ్డ య్యను ఆదేశించారు. ఆనంతరం డిఎంహెచ్ఓ, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, డి సి హెచ్ ఎస్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ వారికి సంబంధించిన అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్‌కి వివరించారు. సమావేశంలో డిఎంహెచ్వో డా.రామగిడ్డ య్య, డిసిహెచ్ఎస్ రాంజీ నాయక్, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ రఘు, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ నరేంద్రనాథ్ రెడ్డి, ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం ఆఫీసర్ డాక్టర్ బాలమురళి, జిల్లా మలేరియా అధికారి నూకరాజు, రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం ప్రాజెక్ట్ ఆఫీసర్ హేమలత, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న కోసిగి..

**కోసిగి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** మేజరు గ్రామ పంచాయతి అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందని, ముఖ్యంగా కోసిగికి ఇచ్చిన మాట ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి కట్టుబడి ఉన్నాడని వైపాకా మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి అన్నారు.. మంగళవారం కోసిగి గ్రామంలో సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ అధ్యక్షతన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు.. ఈ సందర్భంగా కొండగేని వీధిలో నెలకున్న మంచినీటి ఎద్దడిని నివారించేందుకు గానూ అక్కడ మంచినీటి కొళాయిలను ఏర్పాటు చేసారు.. అంతేకాక నాగన్న కట్ట వీదిలో కూడా ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యను నూతన కొళాయిలను ప్రారంభించి నీటి సమస్యను పరిష్కరించారు.. ఈ సందర్భంగా మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ మేజరు గ్రామ పంచాయతీ కోసిగిలో గత దశాబ్దాలుగా ఎన్నో సమస్యలు నెలకుని ఉన్నాయన్నారు.. అభివృద్ధికి నోచుకోక వీదిల్లో సైతం రోడ్ల నిర్మాణాలు, మంచినీరు అందకుండా ప్రజలు సతమతమయ్యేవారన్నారు.. అయితే ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి రాంపురం సోదరులు వ్యయప్రయాలకోర్చి పార్టీలకతీతంగా గ్రామంలో అభివృద్ధి పనులను చేపట్టారన్నారు..ముఖ్యంగా ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు కోసిగి మేజరు గ్రామంలో కొండగేని వీది, నాగన్న కట్ట వీదిలో మంచినీటి పైపులను నిర్మించి కొళాయిలను వేయడం జరిగిందన్నారు..ముఖ్యంగా ఎంఎల్ఎ తనయుడు ధరణీధర్‌రెడ్డి కోసిగిపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేయడం జరిగిందన్నారు.. అంతేకాక కోసిగి గ్రామ ప్రజలకు నిరంతరం మంచినీటిని సరఫరా చేసేందుకు భూగేని చెరువులో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును నిర్మించి తాగునీరు అందించడం జరుగుతుందన్నారు..ఈ కార్యక్రమంలో ఎంపీపీ లవకుశ ఈరన్న, మండల కన్వీనర్ బెట్టన్నగౌడ్, నాడిగేని నాగరాజు, సీనియర్ నాయకులు మాణిక్యరాజు, మాజీ జెడ్‌పిటీ దళవాయి మంగమ్మ, బుళ్లీ నరసింహులు, కాంట్రాక్టునాగరాజు, యువనాయకులు సంజిపోగు రాజేష్, నాడిగేని రాముడు, సుల్తాన్, అంజి.తదితరులు పాల్గొన్నారు..

## వెల్దుర్తి మండలంలో షబ్-ఏ ఖదర్ వేడుకలు

**వెల్దుర్తి,ఏప్రిల్18,ప్రభాతవార్త :** వెల్దు ర్తి మండలంలో మంగళవారం రాత్రి షబ్-ఏ ఖదర్ (పెద్దరాత్రి) వేడుకలను ముస్లిం సోదరులు జరుపుకున్నారు.మండలంలోని చెరుకులపాడు,బుక్కాపురం,రామళ్లకోట ,పుల్లగుమ్మి,నర్సాపురం,యల్.నగరం,గోవర్ధనగిరి,అల్లుగుండు,వెల్దుర్తితో పాటు తదితర గ్రామాల్లోని మసీదులలో రాత్రి ప్రత్యేక నమాజులు చేశారు.అల్లా తమపై కరుణ చూపాలని దువా చేశారు.ఈ సందర్భంగా గురువులు దివ్యఖురాన్ గ్రంథంను చదివి మహమ్మద్‌ప్రవక్త జీవనశైలిని వివరించారు. అందులోని సూక్తులను వివరించారు.మహమ్మద్‌ప్రవక్త అడుగుజాడల్లో ముస్లింసోదరులందరు నడుచుకోవాలన్నారు.ఈ రాత్రిలో దైవసన్నిధిలో మేల్కొని ప్రార్థనలు(నమాజ్‌లు) చేసి అల్లాతో దువా చేయటంతో అల్లాహ్ అనుగ్రహం పొందుతారన్నారు.జీవనవిధానంలో మార్పు సంభవిస్తుందన్నారు.సన్మార్గంలో నడిచి పేదలకు సహాయపడాలని,పరమతసహనం పాటించాలన్నారు.అందరితో మంచిగా ఉండాలని అసాంఘిక కార్యకలాపాలజోలికి వెళ్లరాదన్నారు.మద్యానికి బానిస కాకుండా ఉండాలన్నారు.మహిళలను గౌరవించాలన్నారు.అమ్మనాన్నలను వృద్ధాప్యంలో కష్టపెట్టరాదన్నారు. ముస్లిం సోదరులు ప్రార్థనలకు ముందు జకాత్,ఫిత్రా,సదఖాలను మస్‌జిద్,మదరసా,నిరుపేదలకు అందించారు.వెల్దుర్తి పట్టణంలోని జామీయా,ఈద్గా,మదీన,సఫా,మస్‌జిద్ ఏ షాహిద్ మసీద్‌లను విద్యుత్‌దీపాలతో అందంగా అలంకరించారు.ఈ కార్యక్రమంలో ఆయా మస్‌జిద్ కమిటీ పెద్దలు,ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఏఎన్ ఎం ను సస్పెండ్ చేయాలి

**ఆత్మకూరు ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** నందికొట్కూరు, మున్సిపాలిటి పరిదిలో నాలుగో సచివాలయ ఆశావర్కర్ ను వేదింపులకు గురిచేసిన సచివాలయ ఏఎన్ఎం సావిత్రి ని సస్పెండ్ చేయాలని సిఐటీయు జిల్లా అధ్యక్షులు ఏసు రత్నం అన్నారు.మంగళవారం పట్టణం లోని జగద్గురు మఠంలో డిఎంహెచ్ ఓకు సచివాలయ ఏఎన్ఎం పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశావర్కర్ ఎస్ నజిరుని గత 19 సంవత్సరాలుగా ప్రజలకు సేవసేస్తు మంచిపేరు తెచ్చుకున్నా నజిరునిసాను నాలుగో సచివాలయం ఏఎన్ఎం సావిత్రి వేదింపులకు గురిచేయగంతో శనివారం నిద్రమాతర్లు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని అన్నారు. నజిరునీషా ఆత్మహత్యకు కారకురాలు అయిన ఏఎన్ఎం సావిత్రి వెంటనే ఉద్యోగం నుంచి తొలగించి ఆమెపై చర్యలు తిసుకోవాలన్నారు ఏఎన్ఎం సావిత్రి పై చర్యలు తీసుకోకుంటే సిఐటీయు,ఏపి ఆశావర్కార్స్ యూనియన్‌ల ఆద్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టవలసి వస్తుందని వారు హెచ్చరించారు. సిఐటీయు పట్టణ కార్యదర్శి రామ్‌నాయక్,ఉపాధ్యాక్షులు రణధీర్ ఏపి ఆశావర్కర్ యూనియన్‌నాయకురాలు భారతి,అపర్ణ తదితరులు పాల్గోన్నారు.

## తత్వర వైద్యసేవలు అందించాలి - జిల్లా ఆరోగ్యశాఖ అధికారి

**ఆత్మకూరు ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** పట్టణ మరియు గ్రామీణ వైద్యా ఆరోగ్య కేంద్రాల ఆద్వర్యంలో తత్వర వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ పేర్కొన్నారు.మంగళవారం ఆత్మకూరు పట్టణం నందు శ్రీశైలం జగద్గురు మఠంనందు నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్ వెంకటరమణ ఆత్మకూరు డివిజన్ పరిధిలోని శ్రీశైలం, సున్నిపెంట,బైర్లూటి,కొట్టాలచెరువు,కొత్తపల్లి,గొకవరం,పాములపాడు, నందికొట్కూరు, ఆత్మకూరు నందు వైద్యఆరోగ్యశాఖ లో పనిచేయుచున్నా విలేజ్ వార్డు హెల్త్ సెక్రటరీలు మరియు ఏఎన్ఎం, హెల్త్‌వెల్నెస్ సెంటర్ లలో పనిచేయుచున్నా కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్‌లకు రివ్యూమీటిం గ్‌ను నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్ వెంకటరమణ గారి ఆద్వర్యంలో డిప్యూటి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కాంతరావు నాయక్, డిఐఓ ప్రభావతమ్మ,నంద్యాల జిల్లా డిటిసిడి ఆఫీసర్ మల్లికార్జునరెడ్డి,నంద్యాల డిస్రిక్‌ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సునిత, నంద్యాల జిల్లా అడ్మినిస్టేటీవ్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేకర్ రివ్యూ మీటింగ్ నందు పాల్గొన్నారు.నంద్యాల జిల్లా వైద్యాఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్ వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి ఇంటికి,ప్రతి వ్యక్తికి మన వైద్య ఆరోగ్య సేవలు అందించాలని విలేజ్ వార్డు హెల్త్ సెక్రటరీలు మరియు ఏఎన్ఎం ఎంఎల్ హెచ్‌పి/ సిహెచ్‌ఒలు తమ హెడ్‌క్వాటర్‌లలో ఉంటూ తమ వైద్య ఆరోగ్యసేవలను అందించాలని తెలిపారు.గర్భిణి స్రీ అప్పుడే పుట్టిన బిడ్డలకు చిన్న పిల్లలకు వ్యాదినిరోదక టీకాలు ఖచ్చితమైన సమయాలలో వేయాలని నంద్యాల జిల్లా ఇమినేషన్ ఆఫీసర్ ఓ ప్రభావతమ్మ తెలిపారు.ఈ కార్యక్రమంనందు పిహెచ్ సి కొత్తపల్లి కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ ఈ భాలకృష్ణయ్య పెద్ద మస్తానయ్య, శ్రీ రాములనాయక్, విలేజ్ వార్డు హెల్త్ సెక్రటరీలు మరియు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## డ్రైయినేజీ కాలువ ఏర్పాటుకు శంకుస్థాపన

**గడివేముల, ఏప్రిల్18, ప్రభాతవార్త ;** గడిగరేవుల గ్రామంలోని బీసీ కాలనీలో డ్రైయినేజీ కాలువ ఏర్పాటుకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామ్మోహన్‌రెడ్డి, వైఎస్సార్సీపీ కన్వీనర్ హరినాథ్‌రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు వెంకటరమణారెడ్డి, రమణమూర్తి పాల్గొన్నారు. వర్షాకాలంలో రోడ్డుపై నీరు నిల్వ ఉండకుండా, డ్రైయినేజీ సమస్యలు తలెత్తకుండా కాలువను ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. పంచాయతీ పరిధిలో ఏవైనా సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## ఉపాధి పనులు పరిశీలన

**గడివేముల, ఏప్రిల్18, ప్రభాతవార్త ;** మండలంలోని ఎల్‌కెతండా గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను మంగళవారం ఏపీఓ వెంకటరమణ పరిశీలించారు. కూలీలతో ఏపీఓ మాట్లాడుతూ రూ.272 కూలీ తక్కువ కాకుండా ఇచ్చి, కొలతలతో పని చేయాలని, పని వద్ద టెంట్లు, వాటర్ బాటిళ్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉండేలా చూసుకోవాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వెంకటరమణ, టెక్నికల్ అసిస్టెంట్ ప్రసాద్, ఆశావర్కర్, సీనియర్ మేట్ పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాక్ అసెంబ్లీ....

**గడివేముల, ఏప్రిల్18, ప్రభాతవార్త ;** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠవాలలో మంగళవారంనాడు జెడ్పిహెచ్ పాఠశాల ఉపాధ్యాయులు మాక్ అసెంబ్లీపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు సాధారణ ఎన్నికల ముందు గెలుపొందిన శాసనసభ్యులు ఎలా శాసనసభ సమావేశానికి హాజరవుతారో సభను స్పీకర్ ఎలా నిర్వహిస్తారో అధికార పార్టీ నాయకుడి పాత్ర ప్రతిపక్షంలోని సభ్యులు అడిగే ప్రశ్నలకు విద్యాశాఖ ఆరోగ్యశాఖ, నీటిపారుదలశాఖ, వ్యవసాయశాఖ, ఆర్థికశాఖ మంత్రులు ఇచ్చే సమధానాలు ప్రక్రియ ద్వారా విద్యార్థులు రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చేసే కృషి గురించి సంపూర్ణ అవగాహన కల్పించారు. ఇన్‌చార్జి హెచ్ఎం దస్తగిరమ్మ, ఉపాధ్యాయులు నాగన్న, కళ్యాణ్, హేమేంద్ర, లక్ష్మణ్‌కుమార్, రవికుమార్, జయపాల్, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

**పత్తికొండ,ఏప్రిల్18,ప్రభాతవార్త:** పత్తికొండ మండలం చక్రాల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక ఎమ్మెల్యే శ్రీదేవి నిర్వహించారు.ఈ సందర భ్ంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు కులాలకు,మతాలకు,రాజకీయాలకు అతీతంగా అందిస్తున్నారని ఆమె తెలిపారు.అలాగే లబ్దిదారులకు అందుతున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకుని ఏమైనా కారణాలతో సంక్షేమ పథకాలు అందకుంటే తన దృష్టికి తీసుకువస్తే వాటిని వెంటనే పరిష్కరిస్తామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీరాములు,ఎంపిపి నారాయణదాస్,మండల కన్వీనర్ కారం నాగరాజు,కోలంట్ల నాగరాజు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ నాయకులకు ఒక రూలు.. సామాన్య ప్రజలకు మరో రూలా




**పత్తికొండ,ఏప్రిల్18,ప్రభాతవార్త:** పత్తికొండ మండలంలోని అధికారులు అధికార పార్టీ నాయకులకు ఒక రూలు సామాన్య ప్రజలకు మరో రూలును అమలు పరచడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే పత్తికొండ పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలైనా ఆర్డీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం,వ్యవసాయ ఏడీ కార్యాలయం,వ్యవసాయ ఏవో కార్యాలయం,సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు ఒకే కాంపౌండ్‌లో ఉండడం వల్ల ఆ కార్యాలయాలకు అధికారుల వాహనాలు వెళ్లేందుకు ఒక పెద్ద గేటును ఏర్పాటు చేశారు.అలాగే ప్రజలు వెళ్లేందుకు ఆ పెద్ద గేటులోనే ఒక మనిషి వెళ్లేటంత వీలుగా మరో చిన్న గేటును ఏర్పాటు చేశారు.అయితే వివిధ పనుల నిమిత్తం సామాన్య ప్రజలు ఆయా కార్యాలయాలకు వెళ్లేందుకు చిన్న గేటును మాత్రమే ఉయోగిస్తుంటారు.అయితే అధికారుల వాహనాలు,అధికార పార్టీకి చెందిన వారి వాహనాలు వచ్చినప్పుడే మాత్రమే పెద్దగేటును తెరుస్తూ వాహనాలను లోనికి అనుమతిస్తున్నారని దీని పై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు.అయితే నడవలేని వికలాంగులు ట్రైసైకిళ్లతోనే ఆయా కార్యాలయాలకు వెళ్లాల్సి ఉంటుంది.కాని అధికారులు మాత్రం పెద్దగేటు తెరవకపోవడంతో వికలాంగులు సైతం ట్రైసైకిళ్లను బయటనే ఉంచి మరొకరి సాయంతో ఆయా కార్యాలయాలకు చేరుకోవాల్సి ఉంటుంది.అయితే నడవలేని వికలాంగులు,వృద్దులు ట్రైసైకిళ్లతో ఆటోలల్లో లోనికి వెళ్లేందుకు పెద్దగేటును అధికారులు తెరవకపోవడంతో వారు వారి వారి వాహనాలను బయటనే నిలుపుకుని లోనికి వెళ్లే పరిస్థితి నెలకొంది.అదే అధికార పార్టీ నాయకుల వాహనాలను వస్తే మాత్రం పెద్దగేటును తెరిచి లోనికి రానిస్తుండడంతో అధికారుల తీరు పట్ల వికలాంగులు,వృద్దులతోపాటు పట్టణ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి నిత్యం ప్రజలు భూములు,ప్లాట్ల రిజిస్ట్రేషన్ల కోసం వస్తు పోతుంటారు.వికలాంగులు,వృద్దులను దృష్టిలో పెట్టుకుని వారు వారి వారి వాహనాల్లో లోనికి వచ్చే విధంగా పెద్దగేటును తెరిపించాలని ప్రజలు కోరుతున్నారు.

## మా నమ్మకం నువ్వే జగన్ మా భవిష్యత్తు నువ్వే జగనన్న

**బనగానపల్లె,ఏప్రిల్18,ప్రభాతవార్త:** బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని రాంభూపాల్‌నగర్‌లో ఐదవ సచివాలయ కన్వీనర్లు ఎన్.శివప్రసాద్,పోలూరు వెంకట కృష్ణ,జి.టి.వెంకట్రామిరెడ్డిల అధ్యక్షతన మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని మంగళవారం సాయంకాలం నిర్వహించారు.ఇందులో భాగంగానే కన్వీనర్ల ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను ఆవిష్కరించారు.అదే విధంగా ఇంటింటికి వెళ్లి మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ అలాగే గత ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన అభివృద్ధిని అదే విధంగా ఈ ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు.అనంతరం ఐదు ప్రశ్నలతో కూడిన బుక్‌లెట్‌ను అందిస్తూ ప్రతి ఇంటి దగ్గర మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో అందిస్తున్న లబ్దిని వారికి వివరించారు.అలాగే ప్రతి ఇంటికి మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను గృహసారథులు,వలంటీర్లు అతికించారు.ఈ సందర్భంగా ఐదవ సచివాలయ కన్వీనర్ శివప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ఇలాగే కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని చేసుకోవాలని అదే విధంగా నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డిని చేసుకోవాలని ఆయన అన్నారు.ఈ ప్రభుత్వం పేదల పక్షపాతి అని ఇందులో భాగంగానే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయాలకు,పార్టీలకు,కులాలకు, మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవానికి సంక్షేమ ఫలాలను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో వేయడం జరుగుతుందన్నారు.ఇలాంటి ప్రభుత్వాన్ని రానున్న 2024 ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు ఎన్.శివప్రసాద్,పోలూరు వెంకటకృష్ణ,జి.టి.వెంకట్రామిరెడ్డి,గృహసారథులు,వలంటీర్లు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2024 ఎన్నికల్లో ఆలూరులో తెదేపా

# గెలుపు ఖాయం..



**ఆస్పరి,ఏప్రిల్ 18,ప్రభాతవార్త :** రాబోవు 2024సార్వత్రిక ఎన్నికల్లో ఆలూరులో తెలుగుదేశం జెండా ఎగురవేయడం ఖాయమని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. మంగళవారం యువగళం పాదయాత్రలో భాగంగా మండల పరిధిలోని వలగొండ బస్టాండ్ ఆవరణలో బహిరంగ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో అభివృద్ధి శూన్యమన్నారు. 2019ఎన్నికల ముందు జగన్‌మోహన్‌రెడ్డి బాబాయ్ వివేకానందరెడ్డిని హత్య చేసి నేరస్తులయ్యారన్నారు. ఈ కేసు విషయంలో జగన్‌మోహన్‌రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. ఎన్నికల ముందు ఒక్కసారి అవకాశం ఇవ్వండంటూ అధికారం చేపట్టిన తర్వాత 8సార్లు కరెంటు చార్జీలు,మూడుసార్లు బస్సు చార్జీలు,ఇంటి పన్ను,చెత్త పన్ను వేసి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. మద్యపాన నిషేదం చేస్తామని చెప్పి ఏపిలోని కర్నూలు జిల్లాలో కర్ణాటక మద్యం ఏరులై పారుతుందన్నారు. పోలీసులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బును సైతం కాజేశారన్నారు. బిసిలకు బ్యాక్‌బోన్ విరిచి లూటీ చేసిన జగన్ అని ఎద్దేవ చేశారు. పేరుకే బిసి కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 10శాతం రిజర్వేషన్లు కట్ చేసి 16,500మందిని పదవులకు దూరం చేశారన్నారు. బిసిలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 26వేల అక్రమ కేసులు బిసిలపై పెట్టించారన్నారు. తెదేపా అధికారంలోకి వస్తే బిసిలకు శాశ్వత కుల దృవీకరణ పత్రాలు అందచేస్తామన్నారు. తెదేపా హయాంలో మైనార్టీ సోదరులకు పవిత్రమైన రంజాన్ పండుగకు రంజాన్ తోఫా,సంక్రాంతికి సంక్రాంతి కానుక,క్రిస్మస్‌కు క్రిస్మస్ కిట్లు పంపిణీ చేసేవారన్నారు. అయితే జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాలన్నీ లూటీ చేశారన్నారు. ఆలూరు నియోజకవర్గంలో రోడ్లు చాలా అద్వాన్నంగా తయారయ్యాయన్నారు. అలాగే టమోటా,ఉల్లి,పత్తి పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం ఆపేసిన పత్తికొండ,నగరడోన రిజర్వాయర్లను మేము అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి చేస్తామన్నారు. నియోజకవర్గంలో రోడ్లు చూస్తే అద్వాన్నంగా ఉన్నాయని మంత్రి మాత్రం బెంచ్ కారులో తిరుగుతున్నారన్నారు. చెప్పుకునేందుకు మాత్రం కార్మిక శాఖ మంత్రి కార్మికులకు సహాయ పడకుండ గుమ్మనూరులో పేకాట,చిన్న హోతూరులో ఇటనీ కంపెనీ భూముల కబ్జా కేసులో ఇరుక్కుని అభివృద్ధిని మరిచారన్నారు. ఆలూరులో టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల,ఐటిఐ కాలేజీ,ప్రభుత్వ ఆసుపత్రులకు సొంతభవనాలు ఇస్తూ అభివృద్ధి పరుస్తామన్నారు. కార్మిక శాఖ మంత్రి బెంచ్ మంత్రిగా ఉన్నారని నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక ఉపాధి లేక ఎంతోమంది ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తున్నారన్నారు. 2024లో టిడిపిని ఆదరించి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసుకుంటే ఆలూరు ప్రాంతానికి పరిశ్రమలు తీసుకొస్తామన్నారు. ఈ కార యక్రమంలో టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి,ఆలూరు తెదేపా ఇంచార్ జ కోట్ల సుజాతమ్మ,కోట్ల రాఘవేంద్ర రెడ్డి,టిడిపి మాజీ ఇంచార్ జ వైకుంఠం మల్లికార్జునచౌదరి,వైకుంఠం శివప్రసాద్, వైకుంఠం జ్యోతి,కెఈ శ్యాంబాబు,వీరభద్రగౌడ్,మండల కార్యదర్శి పరమారెడ్డి, ప్రధాన కార్యదర్శి శేషాద్రినాయుడు,మాజీ సొసైటీ డైరెక్టర్ కృష్ణయాదవ్, తిమ్మన్న,సతీష్‌కుమార్,సంజన్న,రాఘవేంద్ర, ఎంపిటిసిలు నరసన్న,రహంతుల్లా ,ములుగుందం మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరు చేతుల మీదుగా రంజాన్‌తోఫా అల్‌మేవా ద్వారా పంపిణి



**నంద్యాల, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేసే మైనార్టీ ఉద్యోగస్థులు స్వచ్ఛందంగా వారి జకాత్ సొమ్ము నుండి అన్‌లైన్ ద్వారా రూ.1.84 లక్షలు పంపించగా ఈసొమ్ముతో అందరితో పాటు బీదవారు కూడ రంజాన్‌పండుగా సంతోషంగా జరుపుకోవడానికి రంజాన్‌కిట్లను జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ మంగళవారం నాడు పంపిణి చేశారు. ఆల్‌మేవా గౌరవాధ్యక్షులు అబులైస్ జిల్లా అధ్యక్షులు ఇమ్రాన్ పాషా, అసోసియేట్ అధ్యక్షులు డా.జఫ్రుల్లా అధ్వర్యంలో పంపిణి కార్యక్రమం చేపట్టారు. రంజాన్‌పండుగను సంతోషంగా జరుపుకోవడానికి రూ.467లు విలువచేసే కిట్లను 390 మందికి పంపిణి చేశారు. బీదవారిని సేకరించి ఈ పంపిణి కార్యక్రమం చేపట్టారు. కలెక్టరు మాట్లాడుతూ రంజాన్ పండుగ శాంతికి, సహనానికి నిదర్శనమై మానవతను యావత్ ప్రపంచానికి పరిచయం చేస్తు నెలరోజుల పాటు చక్కటి నైతిక శిక్షణ ఇచ్చే ఈ పవిత్ర రంజాన్ మాసంలో ఒక పుణ్యకార్యానికి 70 పుణ్య ఫలాలు లభిస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి దాతకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో వైస్ ప్రసిడెంట్ నబిరసూల్, మహమ్మద్ గౌస్, అడిషనల్ జనరల్ సెక్రెటరీ జాకీర్ వుశేన్, ఐఎండ్‌పిఆర్ అషీప్ అహమ్మద్, జాకీర్ వుశేన్, మునీర్ అహమ్మద్ పాల్గొన్నారు.

## అన్‌లైన్ పరీక్షలను అకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టరు



**నంద్యాల, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** జిల్లాలో ఇ-డిస్ట్రిక్ట్ మేనేజర్,ఇ-డివిజనల్ మేనేజర్ పోస్టుల పరీక్షలు మంగళవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో వున్న పోస్టులకు జరిగాయి. ఖాళీల భర్తీ కోసం నిర్వహించిన అన్‌లైన్ పరీక్షకు 100 మంది అభ్యరు ్థలు హాజరైనట్టు జె సి నిశాంతి తెలిపారు. రామకృష్ణ డిగ్రీ కళాశాలలో మేనేజర్, డివిజన్ మేనేజర్ పోస్టుల భర్తీ నిమిత్తం అన్‌లైన్‌పరీక్షలు నిర్వహించారు. పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించారు. అఫ్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకున్న 109 మంది అభ్యర్థులకు గాను 100 మంది అభ్యర్థులు హాజరయినట్లు తెలిపారు. ఇందుకుల సంబంధించి ప్రశ్నాపత్రం కర్నూలు నేషనల్ ఇన్‌ఫర్‌మెటిక్ సెంటర్ రూపొందించినట్లు తెలిపారు. నంద్యాల జిల్లా కలెక్టరు కార్యాలయ అధికారిక వెబ్‌సైట్ నంద్యాల.ఏపీ.జిఓవి.ఇన్ ద్వారా ఈపోస్టుల భర్తీకి అఫ్‌లైన్‌లో దరఖాస్తులు అహ్వానించినట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు ఆమె పేర్కొన్నారు. ఈమె వెంట తహాశీల్దార్ శ్రీనివాసులు, డిప్యూటి తహాశీల్దార్‌లు తదితరులు ఉన్నారు.

## ఓకేషనల్ పరీక్షలు ప్రశాంతం - నేటితో పదవతరగతి అన్ని పరీక్షలు సమాప్తం

**నంద్యాల విద్య, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడిన పదవతరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా నేడు నంద్యాల జిల్లాలో ఒకేషనల్ పరీక్షలు ప్రశంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య పరీక్షలు సజావుగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధ తెలిపారు. మంగళవారం నంద్యాల జిల్లాలో 27 పరీక్ష కేంద్రాల్లో 2641 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా, 2564 మంది పరీక్షకు హాజరయ్యారు. 97.84 శాతం హాజరుకాగ 77 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా ఫ్లయింగ్‌స్క్వాడ్ టీమ్‌లు 4 పరీక్షా కేంద్రాలను అకస్మికంగా తనిఖీలు చేశారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినందుకు గాను జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ ఇచ్చిన అదేశాలను పాటిస్తు జిల్లాలో పదవతరగతి పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించినందుకు చీఫ్ సూపరింటెండెంట్‌లకు, డిపార్టుమెంటల్ అధికారులు, ఇన్విజిలెటర్లుచేసిన కృషికి జిల్లా విద్యాశాఖాధికారి అభినందించారు. జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఇచ్చిన అదేశాలతో ప్రతిసెంటర్ వద్ద 144 సెక్షన్ అమలుచేసి సెంటర్ సమీప ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లను మూసివేయించి పోలీసులు చేసిన కృషికి ఆమె అభినందించారు.

## మహిళల ద్రోహి సిఎం జగన్..

### :- తెలుగు మహిళా మండలి అధ్యక్షురాలు రాతన ఈరమ్మ

**తుగ్గలి,ఏప్రిల్ 18,ప్రభాతవార్త :** ఎన్నికలకు ముందు మహిళల తలపై ముద్దులు పెట్టి బుగ్గలు నిమిరి అనేక హామీలు ఇచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలని మోసం చేస్తుందని టిడిపి పార్టీ తెలుగు మహిళా మండలి అధ్యక్షురాలు రాతన ఈరమ్మ పేర్కొన్నారు. యువగళం పాదయాత్రలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిసి మహిళలతో కలిసి ఆయనకు వినతి రూపమున విన ్నవించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాడు ఓట్ల కోసం మహిళల్ని అక్కచెల్లెమ్మలు అన్న జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక వారి బ్రతుకులు కుక్కలు చింపిన విస్తరిని చేసిందని అన్నారు. మహిళలకు సంక్షేమ పథకాల పేరుతో వైసిపి ప్రభుత్వం మహిళలకు ఎరవేసి వారిని నట్టేట ముంచుతుందని ఆమె ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు అమ్మఒడి పథకం ఇంట్లో అందరి పిల్లలకు ఇస్తామని చెప్పి తల్లులను మోసం చేసిందన్నారు. నాడు మద్యపానం పూర్తిగా నిషేదం ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక,మద్యాన్ని విచ్చలవిడిగా టార్గెట్‌లు పెట్టి అందిస్తున్నారని ఆమె మండిపడ్డారు. రాష్ట్రంలో ఎక్కడ మహిళలకు రక్షణ లేకుండ పోతుందని అన్నారు. దిక్కుదివానం లేని దిశ చట్టం,దిశా ఒక బుస..చట్టబద్ధత లేని దిశా చట్టం ఎవరిని రక్షిస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని ఎద్దేవ చేశారు. దీంతో రాబోయే రోజుల్లో మహిళలను మోసం చేసిన వైసిపి ప్రభుత్వానికి మహిళలే బుద్ధి చెబుతారన్నారు.



## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న పామర్రు ఏమ్మేల్య్



**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్18,ప్రబాతవార్త :** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లను మంగళవారంనాడు కృష్ణ జిల్లా పామర్రు ఎమ్మేల్య్ కె.అనిల్ మల్లన్న దర్శనార్థం శ్రీశైలంకు చేరుకున్నారు.ఆలయ దర్శనార్థం చేరుకున్న వారికి రాజగోపురం వద్ద ఆలయ ఆదికారులు,అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు.అనంతరం రత్నగర్భగణపతిస్వామి వారిని దర్శించుకున్నారు.తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు.తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో అర్చకస్వాములు, వేదపండింతులు వేదశీర్వాచనాలు వల్లించి తీర్థప్రసాదాలను అందజేసారు.తదుపరి ఆలయ ఏఈఓ హరిదాసు శేషవస్త్రులతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసారు.

## విద్యుత్‌తీగలు తగిలి ప్రశుగ్రాసం దగ్ధం



**పగిడ్యాల, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం కొత్తముచ్చుర్రి నుండి నందికొట్కూరు మండలం బ్రాహ్మణకొట్కూరుకు చెందిన రైతు ట్రాక్టర్‌పై పశుగ్రాసం తరలిస్తుండగా కొత్త ముచ్చుమర్రి రామాలయం వద్ద మంగళవారం మధ్యాహ్నం కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలు తగలడంతో మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు కేకలువేశారు. సమీపంలో ఉన్న పోలీస్ సిబ్బంది ప్రజలను అప్రమత్తంచేసి బిందెలతో నీటిని చల్లడంతో మంటలు ఆర్పివేశారు. అయినప ్పటికి పశుగ్రాసం పూర్తిగా కాలిపోయింది.స ొది ్దగా అప్రమత్తంగా వహించివుంటే ఘోరఅగ్నిప్రమాదం జరిగి వుండేదనీ స్థానికులుకులు తెలిపారు. గతంలో కూడాను వేలాగడుతున్న విద్యుత్ తీగల కారణంగా ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. ప్రమాదాలు పునరావృతంకాకుండా ట్రాఇన్స్‌కో సిబ్బంది ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగల సమస్యను పరిష్కరించాలనీ స్థానికులు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే శిల్పా ముందు చూపువల్లే నేడు రైతులకు పుష్కాలంగా నీరు



**వెలుగోడు,ఏప్రిల్ 18,ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ముందు చూపు వలననే నేడు రైతుల పంటలకు పుష్కాలంగా నీరు దక్కుతున్నదని వైకాపా నాయకులు తెలిపారు. మంగళవారం స్తానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మండల నాయకులు దేశం తిరుపంరెడ్డి మాట్లాడుతు మద్రాసు కాలువ 15వ తేదీ నాటికే మూయాల్సి ఉండగా 20వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని, వెలుగోడుకు చెందిన గేట్లు మూసివేయాలని తెలుగుగంగ అధికారులను కోరారని క్రింద ఉన్న రైతులు నీరు కావాలని కోరగా దీనిపై స్పంధించిన ఎమ్మెల్యే రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారబందీ ప్రకారం నీటిని వదిలి పొదుపు చేయడం వలన ఇంత వరకు సాగుకు నీరు అందిందని, నీటిని అలాగే వదిలి ఉంటే ఫిబ్రవరికే నీరు అందేది కాదని ఎమ్మెల్యే అందరిని అప్రమత్తం చేసి వారబందీ ప్రకారం నీరు వదిలే చేయడంతో రైతులు అందరు తమ పంటలను పండించుకున్నారని ఆయన తెలిపారు. గత ఏడాదిలో అబ్దుల్లాపురం రైతులకు ఇదే పరిస్థితి ఎదురైతే దాదాపు రూ.65లక్షలు ఖర్చు చేసి రైతులు మూడు కోట్ల పంట నష్టపోకుండా కాపాడిన ఘనత శిల్పాకే దక్కుతుందన్నారు. ఏ నాయకుడు కూడా ఇంతలా రైతుల గురించి ఆలోచించిన దాఖలాలు లేవని ఆయన తెలిపారు. సమావేశంలో స్తానిక నాయకులు పాల్గొన్నారు.

## ఎపి సచివాలయ ఉద్యోగులకు శుభవార్త మే I నుండి కొత్తస్కేలు?

**కోవెలకుంట్ల,ఏప్రిల్ 18,ప్రభాతవార్త :** రా ష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సచివాలయ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త చెప్పినట్లు సమాచారము. రెండు సంవత్స రాలు పూర్తి చేసుకుని ప్రొబేషన్ వర్ధింప చేస్తునట్లు ప్రకటించనుంది.2020 సంవత్స రములో నోటిపికేషన్‌ల్లో ఎంపికైన సిబ్బందికి పొబ్రెషన్ ఇస్తున్నట్లు సోమవారము అదికారికముగా ఉత్తర్వులు జారీ చేసింది.శాఖాపరమైన పరీక్షల్లో ఉతీ ్రణత సాదించడముతో పాటు రెండు సంవత్స రాలు సర్వీసు పూర్తి చేసుకున్న వారికి పొబ్రేషన వర్ధింప చేసు ్తన్నారు. ప్రొబేషన్ ద్వారా సచివాయ ఉద్యోగాలకు భద్రత ఏర్పడినట్లు అయింది.వైసిపి ప్రభుత్వం అదికారములోకి వచ్చిన కొన్ని నెలల్లోనే సచివాలయ సిబ్బంది నియమాపకాలు చేపట్టిన విషయము తెలిసిందే.సచివాలయ సిబ్బందిని క్రమబద్దీకరించేందుకు వీలు కలి ్పంచే ప్రొబేషన్ డిక్లరేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది అమోదము తెలిపింది.గ్రామ వార్డు సయివాలయాల్లో మొత్తం 19రకాల కేటగిరీ ఉద్యోగులు పని చేస్తుండగా ప్రొబేషన్ ఖరారైన గ్రేడు-5 పంచాయితీ సెక్రటరీలు వార్డు అడ్మినిస్టేటివ్ సెక్రటరీల పే స్కేలును రూ 23,120నుండి 74,770గా నిర్ధారించారు.వీరి వేతనముడిఏ హెచ్‌అర్ఎ కలుపుకుని రూ 29,598 ఉంటుందని అదికార వర్గాల ద్వారా సమాచారము?.మిగిలిన 17రకాల కేటగిరి ఉద్యోగుల పే స్కేలును రూ 22460-72810గా నిర్ధారించారు.అంటే అ కేటగిరి ఉద్యోగుల డిఎ హెచ్‌అర్ఎ కలుపుకుని రూ 28753 ఉంటుందని అంచనా.నిబంధన ప్రకారము రెండేళ్ల సర్వీసు పూర్తి చేసకుని డిపార్టుమెంటు టెస్టు ఉత్తీర్ణత ఎటువంటి నేరచరిత్ర లేదని పోలీసు రిపోర్టులకుఅనుగుణంగా జిల్లాలకలెక్టర్లు ప్రొబేషన్ ఖరారుకు అర్హులైన ఉద్యోగుల జాబితాలను సిద్దం చేస్తున్నట్లు సమాచారము.ఇందుకు అనుగుణంగా 19రకాల కేటగిరి ఉద్యోగులకు సంబందించిన అయా జిల్లాల్లో కేటగిరివారిగా అర్హుల పేర్లతో కూడిన జాబితాలతోవేర్వేరుగా ప్రొసిడింగ్ ్స జారీ చేస్తారని విశ్వసనీయంగా తెలుస్తోంది?

## శిల్పా సేవా సమితి....ఎమ్మెల్యే శిల్పా అధ్వర్యంలో 82 మసీదుల్లో ఇఫ్తార్ విందు



**నంద్యాల క్రైం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** ఈనెల 12వ తేది నుంచి 17వ తేది వరకు వారంరోజుల పాటు నంద్యాల పట్టణంలోని 82 మసీదులలో ముస్లీం సోదరులకు శిల్పా సేవా సమితి, ఎమ్మెల్యే రవిచంద్రకిశోర్‌రెడ్డి అధ్వర్యంలో ఇఫ్తార్ విందులు ఏర్పాటుచేశారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందును అందించిన ఎమె ్మల్యేకు పట్టణంలోని మసీదులకు చెందిన ముస్లీం మత పెద్దలు, ముస్లీం సోదరులు ప్రతే ్యక కృతజ్ఞతలు తెలిపారు. ఆ అల్లా అశీస్సులు ఎమ్మెల్యేపై కుటుంబ సభ్యులపై ఉండాలని ఆ భగవంతుని ప్రార్థించారు. ఈసందర ్భంగా వైసీపీనాయకులు, ముస్లీం పెద్దలు మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి భగవంతుడు ప్రసాదించిన రంజాన్‌మాసంలో ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందును ఎమ్మెల్యే ఏర్పాటుచేయడం ఇది ఒక భగవంతుని కార్యక్రమం అన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు అయా మసీదుల మత పెద్దలు, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ప్రొజెక్టర్ పంపిణీ....

### అక్షయశ్రీ ఫౌండేషన్ అధినేత నాగార్జున.....



**కర్నూలు క్రైమ్,ఏప్రిల్,18,ప్రభాతవార్త:**-కల్లూరు మండల పరిధిలోని బస్తిపాడు గ్రామంలో ని ప్రవేట్ పాఠశాల అయినా మనిసాయి పాఠశాల విద్యార్థులకు విద్యను అభ్యసించేందుకు స్కూల్ యాజమాన్యం కోరిక మేరకు ప్రొజెక్టర్ పంపిణీ చేసినట్లు అక్షయశ్రీ ఫౌండేషన్ అధినేత కె.నాగార్జున తెలిపారు.ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఈ ప్రొజెక్టర్‌ను సద్వినియోగం చేసుకోని మెరుగ్గా పాఠలు అర్థం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు.పాఠశాలకు ఇంకా ఏమైనా సహకారం కావాలంటే ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవ చేసుకుంటానని తెలిపారు.అనునిత్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాధలకు అన్నదానం అనాధ స్కూల్ పిల్లలకు బుక్కులు పెన్సిల్లు పెన్నులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ప్రజాసేవలో ఫౌండేషన్ ద్వారా ప్రజా సేవ చేసేందుకు నిత్యం నాకు అండగా ఉంటున్న ఫౌండేషన్ మెంబర్స్ కు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మనిసాయి పాఠశాల యజమాన్యం ప్రిన్సిపల్ చిరంజీవ అక్షయశ్రీ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ రవి కుమార్ విష్ణు తదితదరులు పాల్గొన్నారు

## టిడిపి జెండాను రాష్ట్రస్థాయిలో ఎగురవేద్దాం



**నంద్యాల, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** రాయలసీమ ప్రాంతంలో టిడిపి బలోపేతం కోసం మంగళవారం కడపలో జోన్-5 సమీక్ష సమావేశాన్ని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు అధ్వర్యంలోసమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశానికి నంద్యాల జిల్లా నుంచి మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి,టిడిపి బిసి సెల్ రాష్ట్రశాఖ అధ్యక్షులు జి గోవిందనాయుడు పార్లమెంటు కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అధ్వర్యంలో వందలాది మంది కార్యకర్తలు కడప సమావేశానికి తరలివెళ్లారు. ఇందులో రాయలసీమలోని నంద్యాల, కర్నూలుజిల్లా ్ల్లో టిడిపి పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సి న చర్యలపై చర్చించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 14 అసెంబ్లీ నియోజకవర్గాలు రెండు పార్లమెంటు స్థానాలు టిడిపి అభ్యరు ్థలను గెలిపించుకునేందుక అందరు కలిసి కట్టుగా కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. మనస్పర్థలు వీడి అందరు ఐక్యమత్యంతో పోరాడితే విజయం తధ్యమనా ్నరు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 11అసెంబ్లీ అభ్యరు ్థల పేర్లను ఇప్పటికే ప్రకటించారు. ఇక మిగిలింది. నంద్యాల, ఆళ్లగడ్డ, నందికోట్కూరు నియోజకవర్గాలు మాత్రమే గెలుపు గుర్రాలను నిలబెడితే టిడిపి విజయం సాధిస్తుందని ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను సొమ్ముచేసుకొని టిడిపి విజయానికి కృషిచేయాలని పేర్కొన్నారు. సమావేశంలో కర్నూలు జిల్లాకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల అభ్యున్నతికి ప్రభుత్వ సహకారం

### దివ్యాంగులకు అందించిన వాహనాలకు హెల్మెట్ తప్పనిసరి : జిల్లా కలెక్టర్



**కర్నూలు, ఏప్రిల్, 18, ప్రభాతవార్త :** దివ్యాంగుల అబ్యున్నతికి ప్రభుత్వ సహకారంలో భాగంగా ప్రభుత్వం అందించిన ద్విచక్రవాహనాలకు హెల్మెట్ తప్పనిసరిగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ ఆవరణంలోని కోడుమూరు నియోజకవర్గానికి చెందిన దివ్యాంగులకు నూతన ద్విచక్ర వాహనాలను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, కోడుమూరు శాసనసభ్యులు డా.జె.సుధాకర్ చేతుల మీద వారికి అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.జి.సృజన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి నియోజకవర్గంలోని దివ్యాంగులకు ద్విచక్ర వాహనాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. దివ్యాంగులు ఒకరిపై ఆధార పడకుండా స్వశక్తితో స్వయంగా ఎక్కడికైనా వెళ్లి వారి పనులను చేసుకునేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం రూ.1.20వేల రూపాయల వ్యయంతో కూడిన ద్విచక్ర వాహనాలు ఉచితంగా వారికి అందజేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా కోడుమూరు నియోజకవర్గానికి చెందిన 10 మంది దివ్యాంగులకు ద్విచక్ర వాహనాలు అందజేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా కోడుమూరు శాసనసభ్యులు డా.జె.సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు చేయూతను అందించాలనే ఉద్దేశంతో వారికి ద్విచక్ర వాహనాలు మంజూరు చేసిందన్నారు. దివ్యాంగులు ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళ్లి వారు కోరుకున్న లక్ష్యాన్ని సాధించుకోవాలని వారిని ప్రోత్స హించారు.కార్యక్రమంలో దివ్యాంగులు మరియు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు విజయ తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి ఎస్ఎస్‌సి మూల్యాంకణం

**కర్నూలు విద్య, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** కర్నూలులోని మాంటిస్సో రి ఉన్నత పాఠశాలలో రేపటి నుంచి ఎస్ ఎస్ సి మూల్యాంకణం ప్రారంభం అవుతుంది. వివిధ జిల్లాల నుంచి 2,01.059 సమాధాన పత్రాలు వచ్చినట్లు అందులో తెలుగు 20,470,ఇంగ్లీషు 26,212, హిందీ 38,524, బౌతిక శాస్త్రం 23,113, జీవశా స్త్రం 28,113, సాంఘీక శాస్త్రం 27,500 కాంపోజిట్ తెలుగు 6561, వృత్తి విద్య 1500, కన్నడ 3000 సమాధాన పత్రాలు ఉన్నాయి. ఇందు కోసం 611 మంది అసిస్టెంటు ఎగ్జామినర్లు, 311 మంది చీఫ్ ఎగ్జామినర్లు, 296 మంది స్పెషల్ అసిసె ్టంట్‌లను నియమించడ జరిగింది. మూల్యాంకణ క్యాంపు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుందన్నారు. ప్రతి అసిస్టె ంటు ఎగ్జామినర్‌రోజుకు 40 పేపర్లు దిద్దాలి.మూల్యాంణానికి హాజరుకాని వారిపై శాఖపరమైన కఠిన చర్యలు ఉంటాయన్నారు. నంద్యాల జిల్లా ఉపాధ్యాయులు ముల్యాంకణం చేయడానికి అసక్తిగల వారు ప్రధానోపాధ్యాయుల అనుమతి తీసకొని నేరుగా హాజరుకావాలన్నారు.